*"ఏ సినిమా చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం?" అని చమత్కరించాడో జర్నలిస్ట్! నిజంగా సినిమాలగురించి పిండితే ఎంతయినా నవ్వు పుట్టించే సంగతులు పలుకుతాయి. అవార్డ్ పిక్చర్లగురించిన సెటైర్ చదివితే - వచ్చే నవ్వు దాచుకోలేరు.*

అనగనగా ఒక వూళ్ళో ఆసామీ. ఏసామీ అని అడిగితే ఆసామీ అనే చెప్పాలి. ఆయనకోరోజు పుల్ల మజ్జిగ తాగి వసకుర్చీలో పడుకున్న సమయంలో ఓ కోరిక కలిగింది అది ఏ కడుపుతో వుండే వాళ్ళకో కలిగే కోరికయితే ఓ పనస కాయతోనో బొప్పాయి కాయతోనో తీరిపోయేది కానీ ఈ సామీకికలిగిన కోర్కె మధురమైనదైనా అది తీరడం కొంచెం కష్టమైన పనే అనిచెప్పొచ్చు.

ఆ రాత్రికి నిద్దరట్టలేదు. మర్నాడు పరధ్యానంగా చాలా అవకతవక పనులుచేశాడు ఆసామీ. వేప్పుల్లనుకుని జనపపుల్ల నోట్లో పెట్టుకుని నమిలాడు. ఎన్నడూ లేనిది ఆరోజు పొలంలో పచ్చిమంచి కల్లు కూడా ముట్టలేదు ఆయన చిన్న కొడుకుని ఆవు తన్నితే ఓహో అని ఊరుకున్నాడు

ఇలా నాల్రోజులు పోయేసరికి, ఇంట్లో వాళ్ళకి బయటవాళ్ళకి, ఆయనేదో తీరని కోరికతోబాధపడుతున్నాడనిరూఢిఅయింది.

ఓ రోజు ఆసామీ బామ్మర్ది. చెల్లెలు వృత్తాంతం చూసుకుని. బావ కిష్టమైన కజ్జికాయలు తీసుకొచ్చి. బావగారిముందు పళ్ళెంలో పెట్టి. పలకరింపుగా నవ్వాడు. ఆసామీ నవ్వలేదు. బామ్మర్ది. ముఖం చిన్నపుచ్చుకోకుండా బావకి చక్కిలిగింతలు పెట్టైనా, కులాసాలోకి దింపుదామని నిశ్చయించుకున్నాడు. ఆ సాయంత్రం వూరి బయటకు షికారు కెడుతూ. బావ చేత దార్లో ఓ క్వార్టరు లాగించాకగానీ అసలు విషయం బయటపడలేదు.

"నాకు ఫోరినెళ్ళాలనుంది బావా...." అన్నాడు ఆసామీ బాధగ, జాలిగా....

"దానికేం.... ఎల్లు...." అనబోయి ఏంటది అని అడిగాడు బామ్మర్ది.

"ఫోరిన్.... అంటే ఇదేషం" అని విశదపర్చి చెప్పటానికి ట్రై చేశాడు నాలిక మొద్దుబారిపోయిందని కించిత్ సిగ్గుతో.

"ఇదెలా కుదురుద్ది బావా, అయినా నీకీ వయసులో ఇదేం బుద్ధి!" అని సంజాయిషీ కోరాడు బామ్మర్ది.

"వయసుకీ, ఇదేషానికీ ఏముంది బావా సమ్మంధం? ఎంతమంది రోజూ యెల్లి రావటంలేదు? రోజూ పేపర్లో సూడటల్లా యెన్ని పుటోలు! అన్నింటా యిదేషాల కెళ్లి రావడల్లా!" అన్నాడు ఆసామీ బామ్మర్దికుండే రెండునాలికల్లో వొకటి కాసేపు వాడుకోడానికిస్తే బావుండునని తల పోస్తూ.

"అంటే పేపర్లో పడేదంతా నిజమనుకుంటున్నావా బావా! ఆ పుటోలలో కొన్ని సంస్మరణలు, కొన్ని తప్పిపోయినాళ్ళ ఆచూకీలు, ఇంకా కొన్ని "ఇష్టువుల డాక్టర్ రాకలు పేపర్లో పుటో ఏయించుకున్న ప్రతీవోడూ ఫారినెల్లాలంటే కుదుర్దా బావా!" అన్నాడు బామ్మర్ది.

ఆసామీ నిస్పృహ చెందాడు. మళ్ళ



# భూమత్స్యగుండ్రు

ప్రసన్నకుమార్ సర్రాజు

కోసం ఓ సున్నా ఎక్కువైనా పరవాలేదని కొంగు బిగించింది.

బామ్మర్ది చెల్లెల్ని సముదాయించాడు. అల్లరిపేస్తే బావ మనకు దక్కడన్నాడు. రోజంతా కలలు కంటూ తాటపెట్టు కిందే గడిపేస్తాడన్నాడు. చివరికి ఆ రోజు భోజనాలయాక పంచలో చేరారు ముగ్గురూ.

"ఏ వూరెళతా!" అనడిగాడు బామ్మర్ది టికెట్టు కలక్టరులా.

ఆసామి సిగ్గు సిగ్గుగా చూశాడు. లండన్ అని చెప్తే మొకంమీద నవ్వుతా

డల్లైపోయాను. క్వార్టరుకు మించి వొక్క చుక్కకూడా వద్దన్నాడు.

బామ్మర్దికి జాలేసింది "సరే ఎల్లు బావా! నీకెందుకు నే సూత్తాలే అన్నీ" అని అభయమిచ్చాడు.

ఆసామీ కళ్ళు మిలమిల మెరిశాయి ఆ ఉత్సాహంలో ఓ పుల్లు, ఓ ముంత కల్లు లాగించేశాడు.

మర్నాడు చెల్లెల్ని అసింటా తీసికెళ్ళి విషయం చెప్పాడు భామ్మర్ది. చెల్లెలు నెత్తీ నోరూ కొట్టుకుంది. ఏ దొరసానమ్మ వలలో సద్దాదోనని బావురుమనబోయి. అంతలోనే కోపమొచ్చేసి విషయమేమిటో ఆసామీనడిగి తేల్చుకుందామని. ప్రాన

రేమో. ఆళ్ళూళ్ళో చిన్నపిల్లోడి కాడ్నించి పెద్దోళ్ళదాకా లండనెల్లవంటే బాగా తెల్పు ఒన్ను. బావా అది.

"అమెరికా" అన్నాడు ఏదో పేరు చెప్పాలిగదా అని.

"అమెరికా వద్దు బావా. అక్కడ పాలిసీలు ఏం బాలా" చెప్పాడు బామ్మర్ది.

ఏ పాలసీలు! అని అడగలా ఆసామీ.

"పోనీ జంభాకా పోతే!" గంభీరంగా అన్నాడు.

బామ్మర్ది ఒక్క షణం పులిక్కిపడ్డాడు. అయినా ఏ మ్యాపులో ఏ దేశం వుందోనని గుంభనగా "అక్కడికైతే ఏ అబ్జక్షనూ లేదనుకుంటాను" అన్నాడు.

ఆసామీ లోలోన ఆనందించాడు. జంఝాకా చాలా సుందరమైన నగరము.... విశాలమైన రహదార్లు.. నూటపది అంతస్తుల భవనములు.. ప్రకృతి సిద్ధమైన సహజవనరులతో విరాజిల్లుచుండును....

బామ్మర్ది, ఆసామీ ఆలోచనలను త్రుంచివేస్తూ "అది సరే బావా ఏం పనిమీద కెళ్ళుతున్నట్టు పేపర్లో ఎయిద్దాం?" అడిగాడు.

"పేపర్లో మనం యేయించేదేట బావా? నేను జంఝాకా యేలుతున్నానంటే దేశంలో పత్రికలన్నీ ప్రముఖంగా అచ్చేయవా?" అన్నాడు బొత్తిగా అనుభవంలేని బామ్మర్ది మీద జాలిపడుతూ.

"నిజ్వేం మిని స్టేరువా, సినేమాస్టారువా పేపర్లన్నీ నీ ఫుటోయేసి ఆళ్ళ సేల్సు పెంచుకోడానికి?" బామ్మర్ది సరసంగానే అన్నా, ఆసామీ మనసు చివుక్కుమంది.

క్షణం మాటాడలేదు. అక్కణ్ణించి లేచి గదిలోకెళ్ళి దుప్పటి ముసుగెట్టి పడుకున్నాడు.

బామ్మర్దికేం పాలుపోలేదు బేలగా చూస్తున్న చెల్లెలికి కళ్ళతోనే అభయమిచ్చి, బజార్లో కెళ్ళాడు

సాయంత్రం బావగార్ని తీసుకుని పొలాలమ్మట షైరు కెళదామని బయల్దేరదీశాడు. ఆసామి శాస్త్ర ముభావంగానే బామ్మర్దిని అనుసరించాడు.

"చూడు బావా నిజ్వేమన్నా అనుకో. ఏనాడూ ఇదిగో నాకిది కావాలని అడగనే లేదు నివ్వు. ఈనాడిలా ఇదేసి ప్రయాణ వని సిక్కిపోతావుంటే సూడ్లేక పోతున్నాను నేను మద్దేన్నం అన్న ఒక్కకి బాధడమాక. అయినా నేనప్పుడూ ఇప్పుడూ అదే మాటంటాను. ఈ రోజుల్లో అవుటు సైడుకెళ్ళి అవుపోసన పట్టినా, పేపర్లో పడాలంటే నువ్వు మినిస్టిరువి కాక తప్పదు. కనుక నువ్వు రేపెసెంబ్లీ ఎలక్షనలో నిలబడు" అన్నాడు బామ్మర్ది.

ఆసామీ తలెత్తి బావమర్ది కేసి చూశాడు బామ్మర్ది కళ్ళు స్నేహపూర్వకంగా భుజం తడుతున్నట్టున్నాయి.

ఒక్క క్షణం ఆలోచించి "ఒద్దు బావా ఎలక్షనలో నిలబడటవంటే మాటలుగాదు. ఎదుటోడు లక్ష ఖర్చెడితే మనం నాలుగు పెటాల. పెట్టలేకగాదు. కిడెంచి మేలెంచమన్నారు. ఇన్ని లక్షలూ ఖర్చెట్టి ఏ ఎకవనాయాలో ఎగస్పార్టీ వోడికి ఎపిన ఒక్క ఓటు తేడావస్తే కంపిలీటుగా అవుటవుతాంగదా. అంతకన్నా పిచ్చరు తీస్తే, అది దెబ్బతినా, మన పిల్ల తాడుక్కోవడానికి ఫిలిం ముక్క లన్నా మిగులుతాయి.... అదీగాక...."

బామ్మర్ది ఒక్కసారి నిటారుగా కూర్చున్నాడు.

"ఏంటి బావా! ఏవయింది?" అడిగాడు ఆసామీ

"ఏంటన్నావ్! మళ్ళ పొకసారనూ" అన్నాడు బామ్మర్ది శూన్యంలోకి చూస్తూ.

మళ్ళ చెప్పడం మొదలెట్టాడు ఆసామీ" ఒద్దు బావా. ఎలక్షన్లలో నిలబడటవంటే మాటలుగాదు. యెదుటోడు "

"అదంతా అక్కర్లేదు బావా. సివరి డవిలాగు సెప్పు." శాస్త్ర అసహనంగా అన్నాడు బామ్మర్ది.

"....పిచ్చరు తీస్తే, అది దెబ్బతిన్నా."

"దెబ్బతినదు" అరిచాడు బామ్మర్ది. "పిచ్చరు తీద్దాం. పిచ్చరు తీద్దాం మామూలు పిచ్చరుకాదు. అవార్డు పిచ్చరు తీద్దాం. ఎవుడో ఫారినోడు మన పిక్చరు కొంటాడు. ఆడు కొనకపోతే ఆడికి డబ్బులిచ్చి మనవే కొనిపిద్దాం. వెంటనే ప్రింటుతోసహా మనమూ.... అదే నువ్వూ ఫారినెళ్ళొచ్చు. అపుడు సినిమా పత్రికలే కాదు. అన్ని పత్రికలూ నీ ఫుటో ఏసి ఘనంగా సమ్మానిస్తయ్. అప్పుడు నువ్వు గ్రేటు అవార్డు పిచ్చర్ ప్రొడ్యూసర్ వి. నేను ప్రొడ్యూసర్ బామ్మర్దిని" అన్నాడు ఆనందోత్సాహంతో.

ఆసామీకి అప్పటికి విషయం అర్థమయింది. నిజమే పిచ్చరు తీస్తే అటు డబ్బుకి డబ్బూ, పేరుకి పేరూ, ఇటు తన సరదా తీరుతుంది. ఫారినెళ్ళొచ్చు. అబ్బ ఎంత మంచి ఆలోచన.

మద్రాసు మారిస్ మేజర్ హోటల్లో దిగారు ఆసామీ, బామ్మర్ది బామ్మర్దితనకు తెలిసిన ప్రొడక్షన్ మేనేజర్ కి ఫోన్ చేసి హోటల్ కి పిలిపించాడు.

ఫోనందిన వెంటనే వచ్చిన ప్రొడక్షన్ మేనేజర్ని కూర్చోబెట్టి ఇలా పిక్చరు తీయాలని అనుకుంటున్నట్టు చెప్పాడు. ప్రొడక్షన్ మేనేజరు ఉత్సాహంతో ఉబ్బి తబ్బిబ్బై మిగతా విషయాలు నా కొదిలై మన్నాడు.

సాయంత్రానికి ఓ ఇద్దర్ని వెంటపెట్టుకొచ్చాడు. వాళ్ళల్లో ఒకడిని స్టోరీప్లాటు అమ్మేవాడుగానూ, రెండోవాడ్ని అవార్డు పిక్చరు తీసే డైరెక్టరుగానూ పరిచయం చేశాడు.

బెడ్డింగులో చుట్టుకొనితీసుకొచ్చిన అరడజను పుల్లల్లోను ఓ పుల్ల బైటకితీసి నలుగురూ ఖులాసాగా కూర్చున్నారు

వచ్చినప్పట్నించీ ప్లాటు అమ్మేవాడు యేదో వాగుతూనే వున్నాడు. ఋగ్గిరాముడు ప్లాటు నాదేనన్నాడు. జీతాలూ జీవితాలూ కూడా తనదే నన్నాడు. నాప్లాటు కొంటే మీకు ఢోకాలేదన్నాడు. ప్లాటు అమ్మకంలో తను అందరిలాంటి వాణ్ని కాదన్నాడు. కావాలంటే బజార్లో యెంక్వైరీ చేయమన్నాడు. మార్కెట్ ధరలమీద పొక్క రూపాయి తను యెక్కువచెప్తే చెప్పు మెడకి కట్టమన్నాడు. తన ప్లాట్లలో అన్నిరకాలవీ వున్నయ్యనీ ఏ ప్లాటు కావాల్సిన వాళ్ళకి ఆ ప్లాటే చెప్తానని మిగతావన్నీ బయటపడితే తన బిజినెస్సుకి దెబ్బ అని అన్నాడు.

మీకేవేం ప్లాట్లు కావాలో ఆ ప్లాట్లకి సంబంధించిన వివరాలు పూర్తి చెయ్యండంటూ. సైక్లోస్టైల్ చేయించిన ఓ పది ప్లాటు ఫారాలు బల్లమీద పెట్టాడు.

పౌరాణికాలు కావాలా అనిఅడిగి, మళ్ళ తనే అవి బాంబు పేలినట్లు బాక్సాఫీసులో పేలతాయని అయితే అందరిలా రాముడు, కృష్ణుడు, దుర్యోధనుడు, సావిత్రి. వీళ్ళ మీద తీస్తే లాభంలేదన్నాడు "ద్యుమత్సేనుడి వధ". "అక్రూర అంగీరస సంవాదం" భక్త విదుర(అను మహాభారత గాధ) తీయమన్నాడు.

ఆసామీకి చిరాకేస్తోంది. ఎదవ ప్లాట్లు గొడవ అపడేం. ప్లాటు దేవుంది? అవార్డు పిచ్చరుకి కెమెరా ముఖ్యంగా వుండాల. మ్యూజిక్ డైరెక్టరు అసలు లేకపోవాల. డైలాగులు ఎంత వీలుంటే అంత తక్కువపెట్టి దగ్గులూ, తుమ్ములూ పెట్టాల

• డైరెక్టరు గంభీరంగా పెగ్గు మీద పెగ్గు లాగిస్తున్నాడు

"ఆరికి ఎక్కువ పోయ్" అన్నాడు ఆసామీ ప్లాటు ఫారాలిచ్చినవాడి గురించి ఓ గ్లాసుడు పుచ్చుకుంటేనేగానీ వీడు వాగుడు ఆపడని. ప్లాటువాడు గ్లాసు ఖాళీ చేస్తున్న సమయంలో డైరెక్టరు గొంతు సవరించుకున్నాడు. అందరూ నిశ్శబ్దమైపోయారు. ఆయన యేటి పో దీర్ఘంగా చూస్తూండటం గమనించి వారు గొంతు విప్పేదాకా మందు గొంతులో పోసుకోకుండా వినయంగా చూస్తున్నారు.

ఐదు నిముషాలయింది. పది నిమిషాలయింది. అలా గోడపైపే చూస్తాడేం రెప్ప వెయ్యకుండా? దోసుగానీ యెక్కువలేదుగదా! మరీ కక్కుర్తిగా లాగించేసినట్లున్నాడు. ఇప్పుడు ఈడు మాట్లాడకపోతే యెలా? అవార్డు పిచ్చరెలా? ఫారినెల్లడం యెలా?

బామ్మర్ది, డైరెక్టరు చూస్తున్న వెపే చూశాడు.

అక్కడో చీమల బారుంది.

డైరెక్టరు నిట్టూర్చాడు దీర్ఘంగా. "ప ....ఆ బారులో ఒక్క ఆడచీమ కూడా లేదు" అన్నాడు.

"మరి క్యాబరే డాన్సింగు లేదా? ఇందాక సర్వరు వచ్చి బారులో వుందీ రాత్రి తొమ్మిది గంటలకని చెప్పాడే?" ఆసామి సందేహంగా అడిగారు.

డైరెక్టరు అర్థం కానట్లు చూసి మళ్ళీ చీమల బారుకేసి తలతిప్పి "హు....స్త్రీ.... ఎక్కడైనా, సామాజికపరంగా, ఆర్థిక పరంగా....ఘోరంగా....భారంగా... "

డైలాగు రైటర్ కమ్—ప్లాటువాడు అందుకున్నాడు. "వ్వా....వ్వా .. ఇంకో ఎవార్డు పిక్చర్‌కి ఈ రోజే నాందిపడింది. ఛీర్స్!" అని వికృతంగా అరిచాడు.

డైరెక్టరు. తనకు అందలేకపోయిన మాటలు పూర్తికాకుండానే, తనని రక్షించినందుకు కృతజ్ఞతగా చూశాడు ప్లాటు వాడి వేపు

ఆసామికి ఇంకా చిరాకెత్తింది. బామ్మర్ది కేసి తిరిగి "సూడు బావా మనకీ అర్థంకాని బాసలూ అవీ ఏవీ వొద్దుగానీ అవార్డు పిచ్చర్‌కి ఎంతవుద్దో, ఈయనెంత పుచ్చుకుంటాడో అడుగు" అన్నాడు.

"నేనింక పుచ్చుకోను మళ్ళీ ఇంటి కెళ్ళాలి. మా ఆవిడే తలుపు తీస్తుంది" మరిపెంగా అన్నాడు ప్లాటురైటరు.

"అబ్బ! నీకుందు విషయంగాదు లేవయ్యా? ముందు పిచ్చరు గురించి ఆలోచించరేం?" పబ్లిగ్గా విసుక్కున్నాడు ఆసామి

అంతవరకూ మౌనంగావున్న బామ్మర్ది ప్రొడక్షన్ మానేజర్‌కి సైగ చేశాడు.

"అయ్యా డైరెక్టర్‌గారూ! వీరు మాక్కావాల్సినవారు. పెద్దమనుషులు. మీరు దయచేసి మా పిచ్చరు కాదనకండి. మీకెన్ని బిజీ పనులున్నా మాకు కాల్‌షీటివ్వండని" బతిమాలాడు ప్రొడక్షన మేనేజరు.


డైరెక్టరు నింపాదిగా చూసి అన్నాడు "అందుకేగదా, ఓ ప్రక్క ఇంకో అవార్డు పిక్చర్‌కి షూటింగు జరుగుతున్న మధ్యలో వచ్చాను ఈ పాటికి హీరో మజ్జిగలోకి వచ్చేసుంటాడు" అన్నాడు.

ఆయన మాట్లాడుతున్నప్పుడు అలవాటుగా తల వూపినా చివరి వాక్యం కొరుకుడు పడక ఒకళ్ళ మొహం ఒకళ్ళు చూసుకున్నారు.

అప్పుడు ప్రొడక్షన్ మేనేజరు భాష్యం చెప్పాడు.

"అవునండీ. ఇప్పుడు వీరు తీస్తున్న షాటు-హీరో కొండలమీంచి మధ్యనించీ నడిచి నడిచి, ఇంటికొచ్చి కాళ్ళు కడుక్కుని భోంచేస్తాడు. హీరో అవుపోసన పట్టగానే మన డైరెక్టరుగారు కెమెరాస్విచ్ ఆన్ చేసి ఇలా చక్కా వచ్చారు. ఈపాటికి హీరో మజ్జిగ పోసుకుని వుంటాడని వారు అనుకుంటున్నారు.

ఆసామి కాస్త తెల్లబోయినా అవార్డు పిక్చర్లు అలానే వుంటాయిగామోసనుకుని. తాను తెల్లబోయినట్లు బైటకు కనిపించడం ఇషం లేక "పిక్చర్ పేరేం



పెట్టావు" అన్నాడు యాధాలాపంగా అడిగినట్లు.

"కాలకృత్యాలు" డైరెక్టరు చివరి గుటక వేసి శెలవిస్తున్నాడు. వెంటనే ఆసామీ, బామ్మర్ది లేచారు. ప్లాటురైటరు నిలబడటానికి శతవిధాల ప్రయత్నిస్తున్నాడు.

వాళ్ళని దోరుదాకా సాగనంపి, మళ్ళా రేపు రెండో సిటింగు అని ప్రొడక్షన్ మేనేజర్ అన్న దానికి తలూపి, ఉస్సురంటూ మంచం మీద కూలబడ్డాడు ఆసామీ....

* *

మర్నాడు పదింటికి బావ, బామ్మర్దులిద్దరూ టిఫిన్ కాఫీ పూర్తిచేసుకునేసరికి, ప్రొడక్షన్ మేనేజరు లోపలికి వచ్చాడు. "గుడ్ మార్నింగ్" అంటూ స్వచ్ఛంగా నవ్వాడు

ఆసామీ అతన్ని కూర్చోమని "చూడు ప్రొడక్షన్ మానేజరూ...." అని చెప్తూండగా.

"చిత్తం నాపేరు తిరువేంగళం అండీ" అన్నాడు.

"ష్....చూడు తిమింగళం! ఈ కథలో యెవరికీ పేర్లుండవు. వుండకూడదట. అలాని రచయిత చెప్పాడులే. ఉదాహరణకి చూడు నా పేరు ఆసామీ. ఇతను నా బామ్మర్ది. అలాగన్నమాట పేరు పెట్టావనుకో కిట్టనివాళ్ళు యింకో నాలుగు కల్పించి మనం యెవరినో హేళన చేస్తున్నామని ప్రచారం చేసెయ్యగలరు కాబట్టి తిమింగళం...."

"చిత్తం.... నా పేరు తిమింగళం కాదండీ.... ప్రొడక్షన్ మేనేజర్."

"అద్గదీ.... ఇప్పుడు చెప్పు ప్రొ మేనేజరూ. నిన్న నువ్వు ట్యూన్ కొచ్చిన డైరెక్టరు పని ఎలా వుంటుందో ఒకసారి చూస్తే...."

"అందుకే వచ్చానండీ. ఫలానా స్టూడియోలో మన డైరెక్టరుగారి న్యూవేవ్ పిక్చర్ షూటింగ్ జరుగుతోంది. మిమ్మల్ని తీసుకుపోదామని...." చెప్పాడు.

"నేనిందాకన్న ముక్క మనసులో పెట్టుకోమాక.... మన పేర్లుండవన్నాను గానీ, మరీ అలా ఫలానా స్టూడియో అని చెప్పక్కర్లా.... పర్లా - స్టూడియో పేరైనా చెప్పు...." ప్రోత్సహించాడు.


"పర్లేదండీ .... ఎందుకు?... నే తీసుకెడుతున్నానుగా...." ప్రొడక్షన్ మేనేజర్ మొహమాటపడుపూ అన్నాడు

ఆసామి, బామ్మర్ది రూంకు తాళంవేసి ప్రొడక్షన్ మేనేజరుతో స్టూడియోకి బయల్దేరారు.

గేటు లోపలికి టాక్సీ తిరగంగానే ఒక్కసారిగా బెల్లం, పంచదార పాకాల వాసన ముక్కుపుటాలకు కొట్టింది.

"ఇదేవిటి, ప్రొడక్షన్ మెనేజరూ! చెరుకు ఫ్యాక్టరీల్లోంకి తిప్పావేంటి?" అని అడిగాడు ఆసామీ ఎదురుగా ఆ పెద్ద పెద్ద రేకుల షెడూ, ఆ వాసన అంతా చూస్తూంటే సీజన్‌లో తను, చెరుకు ఫ్యాక్టరీకి తోలించిన జ్ఞాపకాలు వచ్చాయి

ప్రొడక్షన్ మేనేజర్ చిరునవ్వునవ్వాడు



"చెరుకు ఫ్యాక్టరీకాదు, స్టూడియోనే కాస్సేపాగితే మీకే తెలుస్తుంది" అని నాలుగో నెంబరు ఫ్లోరు దగ్గర టాక్సీ ఆపించాడు.

బామ్మర్ది టాక్సీ డబ్బులిచ్చేశాక ముగ్గురూ లోపలికెళ్ళారు. పాకం వాసనతో ముక్కులు తియ్యగా బద్దలవుతున్నాయి.

లోపలికి అడుగుపెట్టగానే, ఎండాకాలం తారురోడ్డు మీద నడుస్తుంటే కరిగిన తారులో చెప్పుకాలు పడి పైకి లేస్తూంటే కలిగే విచిత్రమైన అనుభూతి కలిగింది.

లోపల ఓ పదిమంది అసిస్టెంటు కుర్రాళ్ళు భూతద్దాలు పెట్టుకుని వంగివంగి నడుస్తున్నారు. వాతావరణం సీరియస్‌గా వుంది. అందరూ నిక్కర్లేసుకునివున్నారు.

ప్రొడక్షన్ మేనేజరు ఆసామి చెవులో హెచ్చరించాడు. "మీరు పంచెలు పైకెగదీసి, గోచీలా కట్టుకోండి. లేకపోతే నేల మీద పాకంలో పడి, పాడైపోతుందిపాకం"

బావమరుదు లిద్దరూ సర్దుకున్నాక "ఇంతకీ కెమేరా యెక్కడా కనిపించదేం?" అని అడిగాడు ఆసామి. ఈ పిచ్చరుకి మ్యూజిక్కూ, పాటలతోపాటు కెమెరా కూడా లేదా అని అడగబోయి, తెలివి తెచ్చుకుని మౌనం వహించాడు.

ప్రొ. మే కి వాళ్ళ వంక జాలేసింది. మాట్లాడకుండా బొటనవేలు థమ్సప్ డ్రింక్‌లో లాగపెట్టి కళ్ళెగరేశాడు.

వాళ్ళు తల పైకెత్తి చూస్తే, ఆశ్చర్యం! నలుగురు మనుషులు గబ్బిళాల్లా తల క్రిందులుగా వ్రేలాడుతున్నారు. అందులో ఒకడు వ్రేలాడుతున్న కెమెరాలో తలపెట్టి వున్నాడు. మిగతా ముగ్గురూ నిర్వికారంగా చూస్తున్నారు. వాళ్ళ కాళ్ళు పైన తాడుతో కట్టేసి వున్నై

ఆసామి రహస్యంగా అడిగాడు "మన డైరెక్టరుగారు కూడా వ్రేళ్ళాడుతున్న వాళ్ళలో వున్నాడా?"

'లేదు' అంటుండగానే వెనకాలనుంచీ డైరెక్టరు అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చాడు.

అతన్ని చూడగానే వినయంగా నమస్కారం పెట్టారు ముగ్గురూ.

డైరెక్టరు చేతిలో చిన్న భరిణవుంది. అందులో ఓ పెద్ద గండు చీమవుంది. దాన్నిచూసి "ఏమిటిది డైరెక్టరుగారూ" అని అడిగారు

డైరెక్టరు దీక్షగా భరిణవంక చూస్తూ నిల్చున్నాడు. ప్రక్కనేవున్న అసిస్టెంటు డైరెక్టరు చెప్పాడు.

"ఇదేమా చిత్రంలోముఖ్యపాత్రధారి. ఇది యెన్నో చిత్రాల్లో నటించింది. ఈ రోజు పతాక సన్నివేశం ఈ బూర్జువా చీమను కొన్ని వందల చీమలు తరిమి తరిమి వేయటం చూపించాలి పొద్దుట్నించీ ఎన్ని బెల్లంముక్కలు నేల మీద వేసినా ఓ వంద చీమలు కూడా పోగవలేదు ఇవ్వాళగనక ఈ సీను పూర్తికాకపోతే ఈ గండుచీమగారి కాల్‌షీట్లు నెలదాకా లేవు అందుకని మేంఏమాత్రం ఖర్చుకు వెరవదల్చుకోలేదు ఫ్లోరంతా బెల్లంపాకంపోయించాం. ఆపాకంమీదే చివరివిప్లవ సీను చూపిద్దామని డైరెక్టరుగారు.

డైరెక్టరు చేత్తో సెగచేశాడు. ఇక చెప్పొద్దని అసిస్టెంటు వినయంగా తలూపాడు. ఆయన కాస్తదూరం వెళ్ళగానే

"వారు చేసి చూపిస్తారు. మరేదు చెప్పటం ఇష్టంవుండదు" అని జేబులోంచ ఓ భూతద్దంతీసి వంగి, అడుగులో అడుగు వేసుకుంటూ చీమల వేటకై వెళ్ళిపోయాడు.

ఆసామీ తల పైకెత్తి చూశాడు. పైన జీవచ్ఛవాల్లా వేళ్ళాడుతూనే వున్నారు. కింద చూశాడు అంతా భూతద్దాలు తీసుకుని నడుం వంచేసినవాళ్ళలా. జీవచ్ఛవాల్లా తిరుగుతున్నారు. డైరెక్టరు కోసం చూస్తే ఫ్లోరు మధ్య బోర్లా పడుకుని వున్నాడు. చలనం లేదు.

"ఏమిటి? పతాక సన్నివేశం బాగా రావాలని దేవుడికి మొక్కుకుంటున్నాడా?" అడిగాడు ఆసామీ.

"కాదు. భరిణలోని హీరో చీమకి యాక్షన్ నేర్పుతున్నారు." వివరించాడు ప్రొ. మే.

వీటన్నిటికీ అతీతంగా సన్నగా పొడుగ్గా బట్టతలతోవున్న వ్యక్తి అసింటా కుర్చీలో కూర్చుని. వేళ్ళు లెక్కపెటుకుంటూ శూన్యంలోకి చూస్తూ గొణుక్కుంటున్నాడు. కాస్త దగ్గరికి వెళ్ళి చెవి పెట్టి వింటే "చీమలు చీమలు చీమలు" అని అస్పష్టంగా వినపడుతుంది. ప్రొ. మేని అడిగితే ఆయనే ప్రొడ్యూసరని చెప్పాడు.

* *

తరువాత నాలుగైదు సిటింగులయినాక, కథ, స్క్రీన్‌ప్లే సిద్ధమయింది. తర్వాత్వాత హడావుడి పడకుండా ఏవేం కావాలో ముందరే చెప్తే కొనుగోళ్ళన్నీ చేసేద్దాం అన్న ఆసామీతో ఏకీభవిస్తూ డైరెక్టరు లిస్టు రాసిచ్చాడు.

సినిమా తయారుచేయు విధానము :-

కావల్సిన వస్తువులు : ఒక గేలము. ఓ పది వానపాములు, సెనగపిండి. ఓడబ్బా మంచినూనె, ఉల్లిపాయలు, మసాలా దినుసులు. కాస్త తినే సోడా, కొంచెం వాము పిండి.

ఆసామీ ఆశ్చర్యపోయాడు. సినిమా తీయడానికి కావల్సిన వస్తువు లివేనా?

డైరెక్టరు నింపాదిగా అన్నాడు. "మన సినిమా తీయడానికివే. నన్ను నమ్ముకున్న నా నిర్మాత. నేను చెప్పిందానిమీద వొక్క రూపాయి ఖర్చు పెట్టినా, నా కిష్టముండదు. సాధ్యమయినంత తక్కువ ఖర్చుతో పొదుపుగా తీయడమే నా పద్ధతి. ఆసామీకి డబ్బు పొదుపరితనం విషయంలో డైరెక్టరును చూస్తే ముచ్చటేసింది కాని. మరి బొత్తిగా శెనగపిండి. తినే సోడాతో....

"కనీసం దుస్తులయినా కొనక్కరలేదా?" అడిగాడు

"అవసరంలేదు. ఒకటో రెండో గోచీలు, ఓ నేత చీర. చాలు."

"మరి మేకప్?"

"మన హీరో హీరోయిన్లు పక్క స్టూడియోలోంచి షూటింగయి వస్తారు గదా వాళ్ళు వేసుకొచ్చిన మేకప్ తుడి చేస్తే చాలు."

"మ్యూజిక్?"

"లేదు. సముద్ర కెరటాల ధ్వని, నూనె కాగే చురచురా చాలు."

"సౌండు ?"

"ఫరవాలేదు."

"మరి ఎడిటింగూ అదీ?...."

"ఫరవా వుంది."

ఆసామీ తల గోక్కున్నాడు. "కనీసం ఫిల్మైనా కొనాలిగదా?"

గంభీరంగా నవ్వాడు డైరెక్టరు. "అది వుంటుందిలేండి. వచ్చేవారమే షూటింగు మొదలు. ఈ పిక్చరుతో మిమ్మల్ని దేశాంతరం....ఐ మీన్....అదే .... విదేశాలకి పంపకపోతే నా పేరు డైరెక్టరే కాదు" అని శపథం చేశాడు.

తరువాత డైలాగు రైటర్‌ని కాస్త వివరంగా కథ, స్క్రీన్‌ప్లే మళ్ళీ చదవమని ఆదేశించి కళ్ళు మూసుకుని ఏకాగ్రతగా కూర్చున్నాడు.

రైటరు స్క్రిప్టు ముందేసుకుని కాస్త బాధగా కణతలు నొక్కుకున్నాడు.

"ఏమయింద"న్నాడు రామ్మూర్తి.

"తల నొప్పిగాను. కళ్ళు మంటలుగాను వున్నై" చెప్పాడు రైటరు.

"దీనికొకటే మందు" డైరెక్టరు కళ్ళు తెరిచి అన్నాడు.

ఏమిట"ని అడిగాడు రామ్మూర్తి.

"మందు" అని చెప్పి మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు.

వెంటనే మందు వచ్చింది. అంతా తలో గుక్క తాగాక, రైటరు ఉత్సాహం పుంజుకుని చదవటం మొదలెట్టాడు.

"హీరో బెస్తవాడు. మొదటి షాటులో అనంతమైన సముద్రపు టంచుల్ని చూపిస్తాం

దూరంనించి వచ్చే ఓడ మొదట జెండా. తరువాత తెరచాప పైభాగం, ఆ తర్వాత క్రమంగా ఓడ మొత్తం కనబడుతుంది. (నాలుగవ క్లాసు సామాన్య శాస్త్రము చూడుడు) అలా ఓడ మొత్తం కనబడేదాకా కెమేరా స్టిల్‌గా వుంటుంది. అది భూమి గుండ్రంగా వుందని చెప్పటానికి సింబాలిజం. మొదటి షాటులోనే దర్శకుల వారి ప్రతిభ కనపడుతుంది.

ఇక తరువాత షాటు ఒడ్డున ఎత్తైన బండమీద కూర్చుని వుంటాడు హీరో. ఒక గోచీ, వలటోపీ. అంతే. సన్నటి పొడుగాటి గేలానికి వానపాములు గుచ్చి నీటిలోకి గేలం వేస్తుంటాడు. ఓ అరగంటసేపు గేలం నీటిలో వేసి కూర్చోవడం చూపబడుతుంది. కనీసం ఓ అరడజను చేపలు పడేదాకా నాచురల్‌గా చూపించాలని నిర్ణయించుకున్నారు డైరెక్టరుగారు. ఈ విషయంలో ఏ మాత్రం రాజీపడదల్చుకోలేదు.

తరువాత, పట్టిన చేపలు తీసుకొని ఆనందంగా ఇంటికి వెళ్ళి భార్య చేతికిస్తాడు. చేపలు చూడగానే భార్య కళ్ళు మిలమిలా మెరుస్తాయి. ఇద్దరూ ఓ ఐదు నిమిషాలు అలా చూసుకుంటారు. వాళ్ళిద్దరి మధ్యలో గోడకి తగిలించిన గేలం. అంటే వాళ్ళిద్దరి జీవితాలు గేలం వేసినట్టు ముడిపడ్డాయని సింబాలిజం.

ఇక్కడ రెండే రెండు డైలాగులు.

భార్య అడుగుతుంది "ఇగురా....? పులుసా?"

భర్త చెప్తాడు "ఊహూ ఈ రోజు బజ్జీలు."

అంతే హీరోయిన్ కిలా కిలా నవ్వుతుంది. అలా ఓ అయిదు నిమిషాలు నవ్వుతూనే వుంటుంది.

మధ్యలో ఆసామీ అడిగాడు. "పెళ్ళాం పిచ్చిదేంటి?"

"కాదు.... ఆ నవ్వు ఆమె ఆనందానికి, మానసికోల్లాసానికి, విశృంఖల ప్రశాంత జీవనానికి ప్రతీక...."

"సరే ఏదోలేకానీ, పిచ్చిది కాకపోతే చాలు."

రైటరు మళ్ళీ ఓ గుటకేసి కంటిన్యూ చేశాడు "ఈ నవ్వుకి సింబాలిక్ షాటు- కొండలు ప్రతిధ్వనించటం, కొంగలు చెరువులోంచి ఒక్కసారిగా రెక్కలు టపటపా కొటుకుని లేవటం ."

"ఇదంతా 'బజ్జీలు' అన్నందుకేనా?" రామ్మూర్తి గొణిగాడు ఆవులిస్తూ డైలాగు రైటర్ వినిపించుకోలేదు.

"ఇక్కడ ఇంటర్వల్. తర్వాత సెకండ్ హాఫ్ చాలా కేర్‌ఫుల్‌గా ఫాలో అవండి" పిక్చర్ మొత్తానికి ఇదే ప్రాణం.

బాండీలో నూనె చిటపటమంటూంటుంది. హీరోయిన్, చేపల్ని నిలువుగా కోసి, మసాలా కూరుతూంటుంది. కాస్త వాముపొడి. ఒక అరచెమ్చాడు తినే సోడా. తగినంత వుప్పు. కారమూవేసి. బెస్తవాని మరదలు, ఓ పదహారేళ్ళ అమ్మాయ్ శనగ

పిండి కలుపుతూ వుంటుంది. కలుపుతూ. కొంచెం పిండి. వుప్పు సరిపోయిందో లేదోనని నాలికమీద వేసుకొంటుంది.

అదే సమయంలో హీరో. పడక గదిలో అటూ ఇటూ పచార్లు చేస్తూంటాడు. ఆ మసాలా వాసన అతనికి పిచ్చెక్కిస్తూంటుంది. మూడు షాట్లూ చకచక వొకదాని వెంట వొకటి మారిపోతాయి. పిండి కలపటం. మసాలా కూరటం హీరో కాలు గాలిన పిల్లిలా తిరగటం అలా కాస్సేపయ్యాక హీరో కిటికీలోంచి హీరోయిన్‌ని చూస్తాడు హీరోయిన్ పైట లేకుండా చిరుచెమటల్లో సెక్సీగా కనిపిస్తుంది. హీరో సైగ చేయగానే హీరోయిన్ కాస్త బెట్టుచేసి మసాలా కూరిన చేపలు చెల్లెలికిచ్చి గదిలో కెడుతుంది.

ఇక్కడ కెమేరామాన్ ప్రతిభ చూడాలి. హీరో హీరోయిన్ల సెక్స్ యాక్ట్. వెనువెంటనే అక్కడ ఒక్కో చేపను శనగపిండిలో ముంచి. సుయ్ సుయ్‌మంటూ. కాగుతున్న నూనెలో బజ్జీలు వండటం- మార్చి మార్చి చూపించాలి ఒక్క పావుగంట అలా ప్రేక్షకుల సంభించిపోవాలి సింబాలిజం నియోరియలిజం ఎట్సెట్రా ఎట్సెట్రా.

అంతే అంతా అయిపోయాక. ఆ అమ్మాయి స్టవ్‌ని ఉఫ్‌మని ఆర్పేస్తుంది. పిక్చరు చివరికి ఆ బజ్జీలు తయారవుతై.

వాటిని మరదలు వడ్డిస్తుంటే. హీరో తన భార్యతో కలిసి సంతృప్తిగా బజ్జీలని క్లోజప్‌లో తింటాడు.

తర్వాత మళ్ళీ ఉషోదయం చూపిస్తాం....హీరో గేలం తీసుకుని బయల్దేరతాడు....మళ్ళీ ఓడ "భూమి గుండ్రంగా వుంది" అనే సందేశం....సింబాలిజం....

రైటరు చెప్పడం ఆపాడు. ఆసామి ఆవులించి పక్కకి చూశాడు. బామ్మర్ది నిద్దరోతున్నాడు. డైరెక్టరు వంక చూస్తే ఇందాక కళ్ళు మూసుకుని వినేవాడిలా ఏ పొజిషన్‌లో వున్నాడో ఇప్పుడూ అలానే వున్నాడు. ప్రొడక్షన్ మేనేజర్ డైరెక్టర్ని కుదిపాడు. ఆయన ఉలిక్కిపడి. కళ్ళు తెరిచి వెంటనే సర్దుకుని ఓ చిరునవ్వు నవ్వాడు.

"పేరేం పెడదాం!" అడిగాడు ఆసామీ.

"పేరు ఆర్డినరీగా వుండకూడదు. మళయాళప్పేరులా. గంభీరంగా వుండాలి— "మత్స్య నిగ్రహం". అని పెడితే?" అన్నాడు రైటర్.

"అంటే?" అన్నట్లు చూశాడు డైరెక్టరు.

"....చేపలుపట్టి ఇంటికి పట్టుకొచ్చి. భార్య మసాలా కూరి వండటం మొదలెట్టే వరకు నిగ్రహంతో వ్యవహరించాడు గదా హీరో!" రైటరు చెప్పాడు.

"నా బొంద. మన కథలో నిగ్రహం ఎక్కడ చూపించి చచ్చాడు? మొదటి వాయికూడా వెయ్యకుండానే మొగుడు గదిలోకి పరిగెత్తిందని చెప్పావు గదయ్యా" ఆసామీ విసుక్కున్నాడు.

"పోనీ కన్నడ టైటిల్లా పెడితే? అసలు కన్నడం- మళయాళం టైటిల్సలా గంభీరంగా వుంటేనే అవార్డు వస్తుంది. భూమి గుండ్రంగా వుందని సింబలైజ్ చేశాం కాబట్టి. "మత్స్య సంద్ర భూమి"- ఎలావుంది" అన్నాడు రైటరు.

"ఆ "మత్స్య" అనేది తప్పనిసరిగా వుండాలా? అది తీసేస్తే శుభ్రంగా గుండ్ర భూమి లేక భూమి గుండ్ర అని పెట్టొ


అందాల రాణి!
సుగంధాల రాణి!!




మెడిమిక్స్
ఆయుర్వేద టాయిలెట్ సబ్బు

Subhodaya

మెడిమిక్స్ పోటీ నిర్వహణ

1. MEDIMIX అను మాటలో ఏడు అక్షరాలు వున్నాయి.
2. ఆ MEDIMIX అను మాటలోని ఒక అక్షరం ప్రతి మెడిమిక్స్ సబ్బు రేపర్ మీదా ఎరుపు/నలుపు/ఆకుపచ్చ రంగులో ముద్రించబడివుంది.
3. మెడిమిక్స్ సబ్బు రేపర్ మీద వుండే ఆ అక్షరాలను సేకరించి MEDIMIX అను మాటను సమకూర్చండి.
4. ఒకరు ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. 5. పేరు, చిరునామా విడివిడిగా పెద్ద అక్షరాలలో ఆంగ్లంలో మాత్రమే వ్రాయాలి.
6. మెడిమిక్స్ మాటను పూర్తిచేసిన ఆ రేపర్లను మీరు మాకు పంపిన 30 రోజుల్లో మీకు బహుమతులు అందజేస్తాము. 7. ఈ విషయంలో వి. యస్. పి. ఎంటర్‌ప్రైజెస్ వారిదే తుది నిర్ణయం, నిబద్ధం.
8. ఈ విష యంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు.
9. ఎంట్రీ మాకు అందవలసిన ఆఖరు తేది 20-6-79

క్రింద కనబరచిన బహుమతులు ఇవ్వబడతాయి.

| | |
|---|---|
| MEDIMIX అన్నీ ఎర్ర అక్షరాలు | — 1 కాసు ఉంగరం/ఇయర్ రింగ్. |
| MEDIMIX అన్నీ నల్ల అక్షరాలు | — ½ కాసు ఉంగరం/ఇయర్ రింగ్. |
| MEDIMIX అన్నీ ఆకుపచ్చ అక్షరాలు | — ¼ కాసు ఉంగరం/ఇయర్ రింగ్. |
| MEDIMI నలుపు X ఎరుపు | — సైకిల్. |
| MEDIMI నలుపు X ఆకుపచ్చ | — కంచి చీర. |
| MEDIMI ఆకుపచ్చ X ఎరుపు | — చేతి గడియారం. |
| MEDIMI ఎరుపు X ఆకుపచ్చ | — టేబుల్ ఫ్యాన్. |
| ఏ రంగుల కలయిక అయినా మెడిమిక్స్ | — ట్రాన్సిస్టర్. |

V.S.P. ENTERPRISES 80 PALAYAKKARA STREET, MADRAS 600023

గాథావళి :

# ఐ. పి. పెట్టిన చిత్తరంజన్

భారత దేశ స్వాతంత్ర్య సమరయోధుడుగా, మేధావిగా పేరుగాంచిన బెంగాలు నాయకుడు చిత్తరంజన్‌దాసు లండన్‌నుంచి తిరిగి వచ్చిన వెంటనే బారిష్టరుగా ప్రారంభించిన ప్రాక్టీసు విజయవంతం కాలేదు. ఆర్థికంగా బాధలు ఎక్కువయ్యాయి. తండ్రి అనారోగ్యం, అప్పులు చుట్టుముట్టాయి. అన్నిటికన్నా బాధాకరమయినది తండ్రి భువనమోహన్ ఒక స్నేహితునికి ఎక్కువ మొత్తానికి జామీను వుండినాడు. స్నేహితుడు అప్పు చెల్లించలేక పోయాడు. జాయింటుగా యీ అప్పులన్నింటికి చిత్తరంజన్ బాధ్యుడయ్యాడు. గత్యంతరం లేక 1906 సంవత్సరం ఇన్‌సాల్వెన్సీ పిటిషను కోర్టులో దాఖలు చేసినాడు. కానీ ఐ. పి. పెట్టి అందరిలాగా ఆయన చేతులు కడుక్కోలేదు. కొంత కాలానికి తన ఆర్థిక పరిస్థితులు మెరుగుపడగానే తాను చెల్లించాల్సిన అవసరం లేకున్నా, ప్రామిసరీ నోట్లు కాలదోషం పట్టిపోయినా, అందర్నీ పిలిచి అసలు ఫాయిదాలతో చెల్లించివేశాడు నైతికంగా తన ధర్మాన్ని నెరవేర్చుకున్నాడు. ప్రపంచ చరిత్రలోనే యిటువంటి సంఘటన జరగటం చాలా అరుదు.



— జి. ఆర్. వేపకొమ్మ

చ్చుగా మామికి తాండ్రలాగా?" చిరాగ్గా అన్నాడు ఆసామీ.

"లేదు లేదు మత్స్య అనేది వుండాలి" చెప్పాడు డైరెక్టరు.

"పోనీ "మత్స్యమాయ" అని పెడితే" అన్నాడు రైటరు.

"నీ మచ్చ మాయ కాస్త ఆలోచించుకుని, రైంతీసుకుని చెప్పవయ్యా. అయినా యిప్పటికే లేటయింది. ఇక పడుకుందాం. టైటిలు దేవుంది? దొరక్కపోదు" అని ఆసామీ అనేసరికి ఆ రోజుకి అంతా విశ్రాంతి తీసుకున్నారు.

* * *

వారం రోజులు రికార్డ్ టైంలో పిక్చరు పూర్తి చేశాడు దర్శకుడు బాగా ఆలోచించి టైటిలు ఈజీగా అర్థమయితే పస వుండదని, కాస్త క్రిటికల్‌గా "ఘామత్స్య గుండ్ర" అనిపెట్టారు. ఈ టైటిలుతో ఓ తెలుగు పిక్చరు తయారయిందని న్యూసందగానే అవార్డు కమిటీలో మెంబర్లు అంతా ఆత్రంగా దాని గురించి చర్చించుకోసాగారు.

సర్టిఫికేట్ సంపాయించడంలో పెద్దగా కష్టపడలేదుగానీ, కాస్త చికాకులే ఎదురయ్యాయి.

సెన్సారువారు పిక్చర్లో విశృంఖలంగా చూపించిన సెక్సుయాక్ట్‌కి ఏమి అభ్యంతరం పెట్టలేదుగానీ, కెమేరాబెడ్‌రూమ్‌కీ, నూనె కాగుతున్న బాండీకి మధ్య ఊగిసలాడుతున్నప్పుడు, మరపలుపిల్ల బజ్జీలు వేస్తూంటే వచ్చే సుయ్....సుయ్....అనే చప్పుడు మాత్రం అశ్లీలంగాను, ఉద్రేకాలను రెచ్చగొట్టేదిగాను వుందని అభ్యంతరపెట్టారు. ఎలాగో సెన్సారువాళ్ళని బతిమాలివాళ్ళు పాయింటవుట్ చేసిన పది సుయ్‌సుయ్‌లలోను నాలుగు సుయ్‌సుయ్‌లు తగ్గించి, ఆ రకంగా కాస్త అశ్లీలతను తగ్గించినట్లు వాళ్ళ ఆమోదం పొంది సర్టిఫికేటు సంపాదించారు.

ప్రీవ్యూనాడు బామ్మర్ది, ఆసామీ తమ కుటుంబంతో థియేటర్ దగ్గర టాక్సీలు దిగారు. ఆ రోజు పరిశ్రమలోని ముఖ్యులే కాక నలుగురైదుగురు ఫారిన్ డిస్ట్రిబ్యూటర్లు కూడా వచ్చారు. ఆసామీ కలలు పండే తరుణం వచ్చింది. షో జరుగుతున్నంతసేపూ యెవరినీ పట్టించుకోలేదు ఆసామి. కేవలం ఆ ఫారినర్స్‌నే గమనిస్తూ కూర్చున్నాడు.

ఇంటర్వెల్‌లో బావమరిది చేయించిన యేరేంజిమెంట్సు ప్రకారం సినిమాలో చూపినట్లుగానే ఘుమఘుమలాడుతూ తయారు చేయించిన బజ్జీలు సెర్వ్‌చేశారు. ఆసామీ స్వయంగా ప్లేట్ పెట్టి ఫారినర్స్‌కి అందించాడు. వాళ్ళలో పొడాయన ఆసామీతో మాట్లాడుతూ బజ్జీ తుంచాడు. లోపల నిండు చేప బయట పడింది. అతను ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేశాడు. ఆసామిని పక్కకి తీసికెళ్ళి ఓ మీడియేటర్ సహాయంతో వీటి పేరేమిటన్నాడు నోట్లో పెట్టుకుని తన్మయత్వంతో.

ఆసామీ గబుక్కున "బజ్జీలు" అని చెప్తే ఫారిన్ వాడు నవ్వుతాడేమోనని "మత్స్య గుండ్ర" అన్నాడు.

"ఓ! మత్స్య గుండ్ర! కానీ ఈ చేపలు మా పసిఫిక్‌లో దొరకవే. ఒక్క నత్తగుల్లలు తప్పితే ఇలా చేపలు చుట్టూరా షెల్ నిర్మించుకోవడం నేనెరుగను మీరు షెల్‌తోసహా వేయించడంతో చాలా బాగున్నాయి. కానీ.... లోపలవున్న చేపలో మసాలా ఎలా కూరారు? వాటీస్ ది సీక్రెట్? ప్లీజ్ టెల్ మీ" అన్నాడు అర్థిస్తూ.

ఆసామి కేంచెప్పాలో తోచలేదు "సీ.... పిక్చర్.... ఆఫ్టర్ ఇంటర్వెల్" అన్నాడు.

ఇంటర్వెల్ తర్వాత బజ్జీల సీను మొదలయింది. పిక్చరంతా చూసి అందరూ నిర్మాతని, డైరెక్టరుని అభినందించారు.

ఉత్తమాభిరుచులుగల నిర్మాతని, ఆసామీని మెచ్చుకున్నారు. అందరూ వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోయాక ఆ ఫారెనర్ ఆసామీదగ్గరకొచ్చి "ఐ వాంటు టు బై దిస్ పిక్చర్. ఇటీజ్ వండర్‌ఫుల్" అన్నాడు.


ప్రక్కనే వున్న బామ్మర్ది ఎగిరి గంతేసి బావని వాటేసుకుని చెప్పాడు. ఆయనకి మన పిక్చర్ కావాలిట అని.

ఆసామీ కళ్ళముందు టెక్నికల(ర్) మెరిసింది. అయినా సంతోషాన్ని బయట పడనీయక, బెట్టుగా "ఎంతట?" అని అడిగాడు.

"హౌ మచ్?" అని బామ్మర్ది పెద్దగా ఇంగ్లీషులో అడిగాడు ఫారినర్‌ని,

"ఫైవ్ లాక్స్" అన్నాడు ఫారినర్.

"అయిదు లక్షలా! లక్షకు మించి ఒక్క



పాత చిరుగులో కొత్త చీలిక మొండి పుట్టినవాడే మా ఏలిక!



పైసా కూడా ఇవ్వను కావాలంటే కొనుక్కోమను. లేకపోతే లేదు" అని ఆసామీ ఖండితంగా అంటూంటే బావమర్ది అతని చెయ్యి పట్టుకుని అవతలికి లాక్కుపోయి "నీకేమన్నా పిచ్చా? జబ్బా? మనకి అయిదు లక్షలిచ్చి ఆయన కొనుక్కుంటానంటుంటే—" అన్నాడు

కాస్సేపు నిలువు గుడ్లేసుకుని చూశాడు ఆసామీ. తరువాత బావమర్దిని కావలించుకున్నాడు ఆనందంతో.

ఫారిన్ వెళ్ళేరోజు దగ్గరపడింది.

"మరి మన దేశంలో రిలీజెప్పుడు బావా?" అడిగాడు ఆసామీ.

"భలేవాడివే ముందు మనం విదేశాలు వెళ్ళాలి అక్కడ మన బొమ్మ దేశం దేశం తిరిగి శత దినోత్సవాలు చేసుకోవాలి. అవన్నీ చూశాక మన ప్రభుత్వం బంగారు పువ్వో, జంతువో అవార్డివ్వాలి. తరవాతెప్పుడో మనాళ్ళు చూసే భాగ్యం కలిగించాలి మనం. తీసింది మంగిన పూడిలోనైనా, మాంట్రియల్ వెళ్ళొస్తే గాని బొమ్మకి విలువరాదు బావా. అని హితబోధ చేశాడు బావమర్ది. నిజమే కామోసనుకున్నాడు ఆసామీ.

ఆ రోజు విమానాశ్రయంలో బంధుమిత్రులంతా వీడ్కోలు చెప్పడానికి వచ్చినపుడు ఆసామీకి కళ్ళు చెమర్చాయి. ఇన్నాళ్ళకిగదా నా ఆశయం నెరవేరిందని. పుష్పగుచ్ఛాలు పట్టుకుని ఆసామీ, బావమర్ది డైరెక్టర్, ఫారినరూ సలుగురూ బయల్దేరారు.

ఫారిన్లో సెన్సారువారు ఈ చిత్రం చూసి ప్రొడ్యూసరు అభిరుచిని గమనించి అంత లెంగ్తీ పిక్చరు వుండకూడదని సముద్రపు షాటు, చేపలు పట్టడం, మరియు సెక్స్ సీను కట్ చేసి, జాగ్రత్తగా ఎడిట్ చేసి, మసాలకూరి బజ్జీలు ఎండకం దగర్నుంచి హీరో హీరోయిను భోం చెయ్యటంవరకూ చూపించారు. దానికి టైటిల్ "ది బజ్జీ" అని పెట్టారు.

ఆ చిత్రం విదేశాలలో గొప్ప సంచలనం సృష్టించింది. పూర్తి నిండు చేపను సూదిమొనంత బెజ్జం కూడా లేని షెల్‌తో సహా మసాలాకూరి ఎలా వండారా ఈ ఇండియన్లు అన్నదానికి ప్రాధాన్యం ఇవ్వబడింది.

పబ్లిసిటీ కోసం థియేటర్ ఆవరణలో ఆసామీ, బావమర్ది, భాండీ పొయ్యి పెట్టుకుని హాట్ హాట్‌గా ఫిష్ బజ్జీ వేసి సేల్ చేసేవారు. అలా ఏ పట్టణంలో ప్రదర్శించినా, "మీరు బజ్జీలు వేస్తానంటేనే మా థియేటర్లో ఆడిస్తాం" అని షరతుపెట్టేవారు థియేటర్ యజమానులు వెంటనే మసాలాదినుసులు భాండీ మూటెత్తారు.

ఇలా బజ్జీల ద్వారా కూడా బోలెడు డబ్బు సంపాదించి, తిరుగుప్రయాణంలో జ్ఞాపకార్థం బాండు గరిటెలు పట్టుకుని బంధుమిత్రుల హర్షధ్వానాల మధ్య విమానంలో దిగారు ఆసామీ బావమర్ది. అఖండ స్వాగతం లభించింది ఆ రోజే ప్రభుత్వం ఈ పిక్చరుకి అవార్డు ప్రకటించింది.

ఆ తరువాత ఈ పిక్చరుకు వినోదపు పన్ను మినహాయించి "విషాదపు పన్ను" విధించింది ప్రభుత్వం.

అవార్డు పొందిన పిక్చరు సామాన్యులు చూసి వినోదించడానికి వీల్లేదని, అసలు అవార్డు పిక్చరు ఏదో ఖులాసాగా చూసి వినోదించి, మజా చేసుకోవడానికి కాదని, పిక్చరు అడుగడుగునా గూఢార్థాలు, అంతరార్థాలు వెతుక్కుంటూ, వాదించుకుంటూ క్షణం తీరిక లేకుండా చూడవలసిన అవార్డు సినిమాకి "విషాదపు పన్ను" విధించాలని ప్రత్యేక కమిటీ చేసిన సూచనను అనుసరించి ప్రభుత్వం సముచిత నిర్ణయాన్ని తీసుకుందని కేంద్రంలో మంత్రి వొకరు హర్షాతిరేకాలతో ప్రకటించారుట

సర్వే(భ)జనా సుఖినోభవంతు.